నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 16-2-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి:26 | సంచిక: 173 | పేజీలు: 4 | వెల: రూ.1/-

పరిశోధనలు అభివృద్ధికి దోహదపడాలి: ప్రధాని

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): వర్చువల్ పరిశోధనశాలలను అభివృద్ధి చేయాలని ప్రధాని మోడీ సూచించారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్(సీఎస్ఐఆర్) శాస్త్రవేత్తలతో ఢిల్లీలో ప్రధాని మోదీ సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణ గురించి సీఎస్ఐఆర్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. విజ్ఞానశాస్త్రం పట్ల విద్యార్థులను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు. భవిష్యత్తు తరాల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలన్నారు. ఆర్ అండ్ డీ ప్రాజెక్టులను మరింత విస్తృతపరుచాలన్నారు. పోషకాహారం లాంటి సామాజిక అంశాలపై సీఎస్ఐఆర్ దృష్టి పెట్టాలన్నారు. ఆహార ఉత్పత్తులు, నీటి సంరక్షణ గురించి కూడా వర్కౌట్ చేయాలన్నారు. సామాన్యుడి జీవన ప్రమాణాలను పెంచే విధంగా కూడా సీఎస్ఐఆర్ కృషి చేయాలన్నారు.

తెలంగాణ సహకార ఎన్నికల సందర్భంగా వివిధ జిల్లాల్లో పోలింగ్‌లో పాల్గొన్న రైతులు

ముగిసిన సహకార ఎన్నికల పోలింగ్

అక్కడక్కడా చెదురుముదురు ఘటనలు

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికల కౌంటింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటలనకు తావు లేకుండా ఎన్నికలు ముగిసాయి. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగింది. మధ్యాహ్నం 2గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. సాయంత్రం ఫలితాలు ప్రకటిస్తారు. రాష్ట్రంలో 747 పిఎసిఎస్ ల పరిధిలోని 6,248 డైరెక్టర్ పోస్టులకు ఎన్నికలు జరుగుతుండగా?. ఇప్పటికే 157 సొసైటీలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ ఎన్నికల్లో సూమారు 12 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ మేరకు పోలింగ్‌కు అవసరమైన అన్ని చోట్ల అధికారులు ఏర్పాట్లను పూర్తిచేశారు. ఫలితాలు వచ్చిన మూడు రోజుల తర్వాత పాలకవర్గాల నియామకం చేపట్టనున్నట్లు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ అధికారి సుమిత్ర తెలిపారు. ఈ ఎన్నికలకు సర్కార్ పటిష్ట భద్రతా ఏర్పాట్లను చేసింది. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పిలు భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

బీరోలు సంఘంలో ఉద్రిక్తత

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం బీరోలు సహకార సంఘాల ఎన్నికలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీఆర్ఎస్‌లోని ఇరు వర్గాల మధ్య గొడవతో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలింగ్ కేంద్రంలోకి ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి వెళ్లడంతో గొడవ మొదలైంది. ఇందుకు నిరసనగా పోలింగ్ కేంద్రం ఎదుట మరో వర్గం ఆందోళనకు దిగింది. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన టీఆర్ఎస్ నేత నరేష్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు.

రైతుపై చేయిచేసుకున్న పోలీస్

నల్గొండ జిల్లా హాలియా మండలం కొత్తపల్లిలో రైతుపై ఎస్సై చేయి చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. కొత్తపల్లి సహకార సంఘం ఎన్నికల్లో ఓటువేసేందుకు రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో కొంత మంది ఓట్లర్లు ఒక్కసారిగా లోనికి దూసుకువచ్చేందుకు యత్నించారు. దీంతో వారిని అదుపు చేసేందుకు ఎస్సై వీరరాఘవులు యత్నిస్తుండగా ఎస్సై... రైతులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సై వీరరాఘవులు ఓ రైతుపై చేయి చేసుకున్నాడు. రైతు చెంపపై పదే పదే కొట్టాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు పోలింగ్ కేంద్రం వద్ద ఆందోళనకు దిగారు. ఎస్సై వీరరాఘవులుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కామారెడ్డిలో ఓటర్ల ఆందోళన

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని 10వ పోలింగ్ కేంద్రంలో ఓటర్లు ఆందోళనకు దిగారు. ఓటర్ల జాబితాలో పేరు ఒకరిది ఫోటో ఒకటి రావడంతో ఇబ్బంది నెలకొంది. నిట్టు లక్ష్మణ్‌రావుకు చెందిన ఓటును పెద్దబోయిన లక్ష్మణ్‌రావు అనే వ్యక్తి వేయడం గొడవకు దారి తీసింది. తన ఓటు ఎలా వేస్తారంటూ నిట్టు లక్ష్మణ్‌రావు పోలింగ్ కేంద్రంలో ఆందోళనకు దిగారు. అయితే ఏజెంట్లు ఒప్పుకోవడంతో ఓటు వేయించామని సిబ్బంది చెబుతున్నారు.

తెలంగాణ పురోభివృద్ధి కెసిఆర్ లక్ష్యం

పథకాల ప్రకటనలో వినూత్న శైలి
అమలులో అద్భుత దూరదృష్టి
హరితహారంతో తెలంగాణకు పచ్చలహారం
కెసిఆర్ బర్త్‌డే నాడు పెద్ద ఎత్తున మొక్కలునాటే కార్యక్రమం

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత ఆరేళ్ల కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారనే చెప్పాలి. పలుపథకాలతో ప్రజలకు చేరువయ్యారు. తెలంగాణకు ప్రత్యేక ఇమేజ్ వచ్చేలా చేశారు. 24గంటల విద్యుత్, రైతుబంధు, ప్రాజెక్టుల పునర్నిర్మాణం వంటివి చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిపెద్ద నిర్మాణంగా చరిత్రకు ఎక్కింది. ఈ దశలో కెసిఆర్ ఫిబ్రవరి 17న 66వ పడిలో పడనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనగా పెద్ద ఎత్తున మొక్కలునాటాలని నిర్ణయించారు. ఈ మేరకు అనేక ప్రాంతాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఇందుకు ముందుకు వచ్చారు. తెలంగాణలో ఇప్పటికే హరితహారంతో పెద్ద ఎత్తున మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. తాజాగా కెసిఆర్‌కు అభినందనగా ఈ ప్రయత్నం చేయాలని మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. గత ఆరేళ్లుగా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు పడ్డాయి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు చారిత్రక ఘట్టంగా పేర్కొనాలి. స్వాతంత్ర్యం వచ్చాక ఇంతటి కీలక నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు లేవు. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం చేసిన వ్యక్తిగా ధీరోదాత్త నాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం÷- చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధిలో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగడం అన్నది కెసిఆర్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయంగా చెప్పుకోవాలి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ముఖ్యమైనవి. ఇకపోతే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కూడా తెలంగాణ ఓ వెలుగు వెలుగనుంది. దేశానికి ఈ పథకం ఆదర్శం కాబోతున్నది. తన దత్తత గ్రామాలైన ఎర్రవల్లి, నర్సన్నపటల రూపురేఖలను మార్చి ఇళ్లకు కొత్త అర్థం చెప్పారు. చెప్పడమే కాదు చేసి చూపారు. పేదలు కూడా గౌరవంగా బతికేలా చేశారు. రెండు పడకగదుల ఇళ్లు ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. తమకూ అటువంటి ఇళ్లు రాబోతున్నయన్న ఆనందంలో ఉన్నారు. రానున్న రెండేళ్లలో ఈ కలను సాకారం చేస్తామన్న హామీ ఇప్పుడు పేదలకు సంజీవినిగా మారింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియనూ సర్కారు వేగవంతం చేసింది.ఒకేసారి 21కొత్త జిల్లాలు ఏర్పాటై మొత్తం 33 జిల్లాలతో అలరారుతున్న తెలంగాణ– నూతన సంవత్సరంలో కోటి రతనాల వీణగా భాసిల్లాలంటే అందుకు కావలసిన సంకల్పబలం సమకూర్చుకున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో గతంలో మునుపెన్నడూ జరగని పనులు జరిగాయని చెప్పుకోవాలి. ఇంటింటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందజేసే మిషన్ భగీరథ, చెరువులను పునరుద్ధరించి వాటిలో పుష్కలంగా నీళ్లు ఉండేటట్టు చూసే మిషన్ కాకతీయ, రెండు పడక గదుల ఇళ్లు, 36లక్షల మందికి ఆసరా పథకం కింద పెన్షన్లు అందజేత వంటి వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థంగా చేపట్టింది. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటివి కూడా ఎన్నో ఉన్నాయి. అన్నింటికి మించి హరితహారం కార్యక్రమం తెలంగాణకు పెద్ద అసెట్ కానుంది. ఇది పక్కాగా అమలయితే,అధికారులు, ఇదే సందర్భంలో గతంలో పెండింగ్‌లోఉన్న ఇందిరమ్మ ఇళ్ల బకాయిలకు సంబంధించి 3వేల కోట్ల పైచిలుకు బకాయిలను ఒక్క మాటతో అసెంబ్లీలో రద్దు చేస్తూ ప్రకటన చేశారు. ఇది లక్షల మంది పేదలకు ఊతమిచ్చే అంశగా చెప్పుకోవాలి. ఈ దశలో మిషన్ భగీరథ మాదిరిగా ఇళ్ల నిర్మాణాలనూ పెద్ద స్థాయిలో చేపట్టాల్సిన అవసరం ఉంది. చేస్తానని ఖచ్చితంగా ప్రకటించారు.

నదులు, రిజర్వాయర్లనుంచి నేరుగా పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ మంచినీటిని అందజేయడం కోసం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కింద భారీ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీనికి రూ.42వేల కోట్లు ఖర్చవుతుంది. గడ ఉవులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు నిర్దేశిరచుకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రూపు పరీక్షలు ముందుకు వచ్చాయి. ఇలా అనేక అంశాల్లో కీలక నిర్ణయాలు.. అనేకన్నా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఘనత సిఎం కెసిఆర్‌దని చెప్పాలి. విద్యారంగంలో సిఎం కెసిఆర్ తనదైన ప్రత్యేకతను చూపారు. ఇక గురుకులాల ఏర్పాటు కూడా ఓ విప్లవాత్మకమైన మలుపుగా చెప్పుకోవాలి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఇదో అపురూపమైన ఘట్టంగా చెప్పుకోవాలి.

చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం,స్థయిర్యం ఉన్న సిఎంగా కెసిఆర్ ముందుకు సాగుతున్నారు. ఆయన జన్మదినాన్ని హరితహారంగా మార్చాలన్న నిర్ణయం మంచి చర్యగా చూడాలి. ప్రతి ఒక్కరూ తెలంగాణలో ఒక్కో మొక్క నాటితే హరిత తెలంగాణ సాధ్యం కాగలదు.

భారత్ పర్యటన కోసం ఆశక్తిగా ఎదురుచూస్తున్న

ఫేస్ బుక్‌లో నేను నెంబర్1..తర్వాత మోడీ-- డొనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): భారత పర్యటనపై తనకు ఉన్న ఆసక్తిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తపరిచారు. ఈసారి ప్రధాని మోడీకి తనకు మధ్య ఉన్న ఓ కామన్ పాయింట్‌ని తెరమీదరకు తెచ్చారు. ఫేస్‌బుక్‌లో ట్రంప్ నంబర్ వన్ అని తర్వాత మోడీ ఉన్నారని ఆ సంస్థ అధినేత జుకర్‌బర్గ్ తనతో చెప్పినట్లు ఈ సందర్భంగా ట్రంప్ ఉటంకించారు. త్వరలో తాను భారత్‌లో పర్యటించబోతున్నానని, దానికోసం ఆసక్తిగా వేచిచూస్తున్నానని వ్యాఖ్యానిం చారు. "ఫేస్‌బుక్‌లో డొనాల్డ్ ట్రంప్ నెంబర్ వన్ అని, తర్వాత ప్రధాని మోడీ ఉన్నారని ఇటీవల జుకర్‌బర్గ్ అన్నారు. ఇది గొప్ప గౌరవం అనుకుంటా! నిజానికి, రెండు వారాల్లో నేను భారత్‌కు వెళ్లబోతున్నాను. ఆ పర్యటన కోసం ఆసక్తిగా ఎదురుచూ స్తున్నాను' అని ట్రంప్ ట్వీట్ చేశారు.భారత్‌లో తొలి పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రెండు రోజుల క్రితమే ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దిల్లీ, అహ్మదాబాద్లో ఈ నెల 24, 25 తేదీ ల్లో ట్రంప్ ఆయన సతీమణితో కలిసి పర్య టించనున్నారు. అహ్మదాబాద్‌లో లక్షలాది మంది ప్రజలు తనకు స్వాగతం చెప్పబో తున్నట్లు మోడీ తనతో చెప్పారన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పం దం కూడా కుదిరే అవకాశం ఉందన్న ఊహాగానాలు వెలువడుతున్న విషయం తెలిసిందే.

మోడీ ప్రకటనను స్వాగతించిన చైనా

-చైనాకు వైద్య సామాగ్రిని పంపిన భారత్

బీజింగ్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ప్రపంచదేశాలను వణికిస్తోన్న కొవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడంలో తమవంతు సహకారం అందిస్తామన్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీని చైనా ప్రశంసించింది. చైనాకు వైద్య సహాయం అందిస్తోన్న 33దేశాల జాబితాను తాజాగా ఆ దేశ విదేశాంగ శాఖ విడుదల చేసింది. ఆ జాబితాలో భారత్ లేనప్పటికీ..ప్రధాని మోడీ చైనాకు సహకారం అందిస్తామని చేసిన ప్రకటనను అభినందించింది. అంతర్జాతీయంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొంది. ఇదే సమయంలో.. ఈ మహమ్మారిని సొంతంగా ఎదుర్కొనే శక్తి చైనాకు ఉందని చైనా విదేశాంగ అధికార ప్రతినిధి మంత్రి గెంగ్ షువాంగ్ ధీమా వ్యక్తం చేశారు . ఇప్పటివరకు చైనాకు 33 దేశాలు, నాలుగు అంతర్జాతీయ సంస్థలు తోడ్పాటునందిస్తున్నాయని వెల్లడించారు. భారత్ పూర్తి స్థాయిలో వైద్య సహాయం అందించనప్పటికీ...సాయం చేస్తామన్న ప్రకటనను అభినందిస్తున్నామన్నారు. కొవిడ్-19ను ఎదుర్కోవడంలో చైనాకు భారత్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఈ నెల 9న ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ మహమ్మారి కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. చైనా ఎప్పుడు కోరితే అప్పుడు సహాయ సహకారాలను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు భారత అధికారులు. దీనికోసం చైనా అధికారులతో సంప్రదింపులు చేస్తూనే ఉన్నామని తెలిపారు.

చరిత్రలో నేటినిజం

కం॥ దోషించెడి సంసదనాతో
రూపమ్మైలిచి నట్టి రోచిష్ణులుగా-
మ్రోపింప జేసి మంచిని-
స్థాపించెను "సుషుమ" దివ్య సద్భావనలన్ !!

(ఫిబ్రవరి 14 సుషుమా స్వరాజ్ జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

పునాదిరాళ్లు దర్శకుడు రాజ్‌కుమార్ మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): పునాదిరాళ్లు చిత్రానికి రచన, దర్శకత్వం వహించిన గుడిపాటి రాజ్‌కుమార్ శనివారం ఉదయం హైదరాబాద్‌లో అనారోగ్యం కారణంగా మృతిచెందారు. ఆయన స్వస్థలం కృష్ణా జిల్లా ఉయ్యూరు గ్రామం. ఆయన మృతదేహాన్ని ఉయ్యూరు తరలించేందుకు కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, తెలుగు సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్‌గా ఎదిగిన చిరంజీవి నటించిన తొలి చిత్రం పునాదిరాళ్లు కావడం విశేషం. 1979 సంవత్సరంలో విడుదలైన ఈ చిత్రం ఉత్తమ చిత్రంగా నంది అవార్డును సొంతం చేసుకుంది.

హైదరాబాద్ చేరుకున్న ఇరాక్ బాధితులు

మంత్రి కెటిఆర్ చొరవతో వారికి విముక్తి

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఇరాక్‌లో చిక్కుకున్న 16 మంది తెలంగాణ వాసులను రాష్ట్ర ప్రభుత్వం నగరానికి తీసుకువచ్చింది. నకిలీ ఏజెంట్ల మోసంతో మూడేళ్లుగా ఇరాక్‌లో చిక్కుకున్న బాధితులు.. తమ ఆవేదనను సామాజిక మాధ్యమాల ద్వారా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు విన్నవించుకున్నారు. వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, సొంత ప్రాంతాలకు తిరిగి రాలేకపోతున్నామని వీడియోల ద్వారా బాధితులు తమ ఆవేదనను వెల్లడించారు. వారి ఆవేదనను విన్న మంత్రి కేటీర్.. బాధితులను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తక్షణమే చర్యలు తీసులకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు.. ఇరాక్ అధికారులతో సంప్రదింపులు జరిపి బాధితులను రాష్ట్రానికి రప్పించారు. శనివారం తెల్లవారుజామున 3 గంటలకు 16 మంది బాధితులు శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. వారందరినీ సొంత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించింది.

విద్యార్థినులకు రుతుస్రావ అంక్షలు

గుజరాత్ ఘటనపై సిఎం సీరియస్
విచారణకు ఆదేశించిన సిఎం రూపానీ

గాంధీనగర్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): గుజరాత్‌లో ఓ మహిళా డిగ్రీ కాలేజీలో 68 మంది మహిళా విద్యార్థినులకు రుతుస్రావ పరీక్షలు నిర్వహించిన ఘటనపై ఆ రాష్ట్ర సీఎం విజయ్ రూపానీ తీవ్రంగా స్పందించారు. భుజ్‌లో జరిగిన ఆ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్నారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని హోంశాఖకు, విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సీఎం రూపానీ తెలిపారు. ప్రముఖ స్వామినారాయన్ మందిర్ యాజమాన్యం నిర్వహిస్తున్న శ్రీ సహజానంద మహిళా విద్యాసంస్థలో జరిగిన ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాదాపు 1500 మంది విద్యార్థినులు ఆ కాలేజీలో చదువుతున్నారు. వీరిలో 68 మంది గ్రామీణ ప్రాంత విద్యార్థినులు కాలేజీలో ఉన్న హాస్టల్‌లో వసతి పొందుతున్నారు. ఈ కాలేజీలోని విద్యార్థినులు రుతుస్రావ సమయంలో వంటగదిలోకి వెళ్లకూడదని, కనీసం తోటి విద్యార్థినులను ముట్టుకోవద్దంటూ కఠిన ఆంక్షలు అమల్లో ఉన్నాయి. దీంతో విద్యార్థినులను పరీక్షల పేనరుతో అవమానించడం కలకలం రేపింది.

పక్కా ప్రణాళికతో తెలంగాణ అభివృద్ధి

-అధికారులు అందుకు తగ్గట్లుగా పనిచేయాలి: మంత్రి

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో గ్రామాల అభ్యున్నతికి పకడ్బందీ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు

. ఇందుకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పట్టుదలగా పని చేయాలన్నారు. ప్రజలను పల్లెప్రగతిలో భాగస్వాములను చేయాలని అధికారులను మంత్రి ఆదేశిం చారు. అందరి భాగస్వామ్యంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామవికాసం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. మొక్కల పెంపకం ఉద్యమంలా సాగాలని ఆయన పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి ఇబ్బందులను సమగ్రంగా పరిశీలించిన తర్వాతనే ప్రభుత్వం పల్ఎలెప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణెళి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఈ నెల 20న వనపర్తి జిల్లాలో, 21న జోగులాంబ గద్వాల, 23న నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించే పంచాయతీ సమ్మేళనాలకు మంత్రి నిరంజన్ రెడ్డి హాజరుకానున్నారు.

ఆరోగ్య పరిరక్షణకు పక్కా చర్యలు

గుండె మార్పిడిలో కార్డియాలజీ విభాగం పురోగతి
కార్డియాలజీ సొసైటీ సదస్సులో గవర్నర్ తమిళ సై

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని గవర్నర్ తమిళిసై తెలిపారు. సులభంగా గుండె మార్పిడి చేసేంత కార్డియాలజీ విభాగంప్రస్తుతం అభివృద్ధి చెందిందన్నారు.

నగరంలోని హోటల్ తాజ్‌కృష్ణలో కార్డియోలాజికల్ సొసైటీ ఆఫ్ తెలంగాణ వార్షిక సదస్సు నిర్వహణ జరిగింది. ఈ సదస్సులో గవర్నర్ తమిళిసై, మంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ హెల్త్ హబ్‌గా ఉందన్నారు. సోనాలజిస్ట్‌గా ఎన్నో హృదయాల చప్పుడు తాను వినేదాన్నని అన్నారు. యుక్త వయసులోనే ఎంతో మంది గుండెజబ్బుల బారిన పడుతున్నారన్నారు. మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ... తెలంగాణలో ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలు, గుడ్లు అందిస్తుందన్నారు. అదేవిధంగా కేసీఆర్ కిట్ ద్వారా గర్భిణులకు ఆర్థికంగా అండగా ఉంటున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.5 కోట్ల మందికిపైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. క్యాన్సర్ నివారణ కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. హరితహారం కోసం తపిస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పేర్కొన్నారు.

సహకార ఎన్నికల్లో విషాదం

టిఆర్ఎస్ నేత, మాజీ సర్పంచ్ దారుణ హత్య
పోలీసుల రంగ ప్రవేశం.. దర్యాప్తు ముమ్మరం

సూర్యాపేట,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. యార్యారం గ్రామ మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు వెంకన్నను ప్రత్యర్థులు రాళ్లతో బాది దారుణంగా హతమార్చారు. సహకార ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వెంకన్నను ఒంటరిగా దొరకబుచ్చుకున్న ప్రత్యర్థులు గ్రామ శివారులోని ఓ ఇంట్లో ఘోరంగా చంపేశారు. కాగా, సర్పంచ్ ఎన్నికలప్పటి నుంచే ఆ గ్రామంలో రాజకీయ కక్షలు చెలరేగాయని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించారు. గ్రామంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకోకుండా పోలీసులు గ్రామాన్ని పూర్తిస్థాయిలో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డీఎస్పీ నాగేశ్వర్‌రావు హత్యకు గల కారణాలను స్థానికుల నుంచి తెలుసుకుంటున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించిన పోలీసులు, కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించారు.

నేడు కేబినేట్ భేటీ

బడ్జెట్ సమావేశాలు,రెవెన్యూ చట్టంపైనే చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఆదివారం సాయంత్రం 4గంటలకు తెలంగాన రాష్ట్ర కేబినేట్ సమావేశం భేటీ కానుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్‌ను ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు. ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్ అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ మీటింగ్‌లో పలు నూతన అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. కొత్త రెవెన్యూ చట్టం, బ్జడెట్ సమావేశాలపై మంత్రివర్గం ఈ భేటీలో నిర్ణయం కొనసాగనున్నట్లు పార్టీ వర్గాల చెబుతున్నాయి. త్వరలో తెలంగాణ సర్కార్ చేపట్టబోయే పట్టణ ప్రగతి కార్యక్రమంపై కూడా ఈ సమావేశంలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది.

కోవిడ్ అనుమానంతో 80మందిని నిర్బంధించిన ఒరిస్సా

ముందు జాగ్రత్త చర్యల్లో భాగమేనని ప్రభుత్వం వెల్లడి

భువనేశ్వర్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): కొవిడ్-19 బారిన పడ్డ ఇతర దేశాల నుంచి వచ్చిన దాదాపు 80 మందిని ఒడిశా ప్రభుత్వం ఇళ్లకే పరిమితం చేసింది. వీరంతా జనవరి 15 తర్వాత భారత్‌కు తిరిగొచ్చిన వారని అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఒడిశా ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నవారికి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చైనాలో కొవిడ్-19 వైరస్ ప్రభావం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు 1600 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం ఒక్కరోజు 143 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో 139 మంది వైరస్ తాకిడి ఎక్కువగా ఉన్న హుబెయ్ ప్రావిన్సుకు చెందినవారే. ఇదే రాష్ట్రంలో మరో 2,420 మంది కొత్తవారికి వైరస్ సోకడంతో దేశవ్యాప్తంగా కొవిడ్-19 బారిన పడ్డవారి సంఖ్య తాజాగా 2,641గా నమోదైంది. దీంతో ఇప్పటి వరకు మహమ్మారితో బాధపడుతున్న వారి సంఖ్య 66,492కు చేరింది. హుబెయ్ మినహా మిగతా రాష్ట్రాల్లో బాధితుల సంఖ్య క్రమంగా పడిపోతున్నట్లు అధికారులు తెలిపారు. వైరస్‌ని కట్టడి చేయడానికి అత్యాధునిక బిగ్ డేటా, కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతను వినియోగించాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. వుహాన్ ఆసుపత్రుల్లో వైరస్ బాధితులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం కోసం రోబోలను రంగంలోకి దించారు. ఈ నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు చైనా వెలుపల బాధితుల సంఖ్య 580కి చేరింది.

జపాన్‌కు

కష్టం సుఖం అన్నీ మనకు మనం ఏర్పరుచుకున్నవే!

నేటినిజం
ఆదివారం 16-2-2020

మనసు, బుద్ధి, వీటిని అంతఃకరణ ద్విపాత్రం అని అంటారు. మనసు వలన సంకల్పం, బుద్ధివలన నిర్ణయించే శక్తి, వీటికి విరుద్ధమయిన అహంకారం వలన ఆత్మశక్తి కలుగుతాయి. బంధానికి గానీ , మోక్షానికి కానీ, మనసే ప్రధానం. మనసు ఒక మాయతో కూడుకున్న ఒక రూపం. మనిషికి కలిగే ఆనందం, దుఃఖం మనసును బట్టే కలుగుతాయి. మనసు ఆహ్లాదంగా ఉంటే చాలు ఎప్పటికప్పుడు జగత్తు అపుడే విచ్చిన గులాబీలా మనోహరంగా కనబడుతోంది. సాధారణంగా వీచేగాలి, చల్లని కొండగాలిలా హాయిగా శరీరాన్ని తాకుతుంది. నిప్పులు చెరిగే వేసవిలో ఆశ్రయించిన శీతల విడుదుల్లా అననుకూల పరిస్థితులు కూడా మనసుకు హాయినిస్తాయి. సమాజం చేసే హేళన, క్రూర పరిహాసము నవనీతమై ఎదను తాకుతుంది. ఆకలి గొన్నవాడికి పచ్చడి మెతుకుల నుంచే తృప్తి లభించినట్లు ఆనందక్షణంలో సామాన్యజీవనం మధురంగా భాసిల్లుతోంది. ఒక్కోసారి నిర్వేదంగా ఉన్నపుడు అన్ని అనుకూలతల్లోనూ ప్రతికూలత కనిపిస్తుంది. మధురభాషణంలోనూ వ్యంగ్యం గోచరిస్తుంది. పరిహాసానికి ఆడిమాట తూటాలా గుండెను తాకుతుంది. వసంతకోకిల గానం విసుగును కలిగిస్తుంది. మధుర సంగీత బాణీలు తలనొప్పిని తెస్తాయి. కొద్దిపాటి కష్టం కూడా భరింపరానిదవుతుంది. ఎవరైతే మనోవైఖరులను మార్పు చేసుకోగలరో, వారు ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూల పరిస్థితుల్లా మార్చుకోగలుగుతారు. ఒక ప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త సుఖాన్ని ఆనందించినట్లే కష్టాన్ని కూడా భరించే శక్తి మనసుకు ఉంటుంది. ఆ మనసు సాధనతోనూ, వైరాగ్య నిగ్రహంతోనూ పుష్టిగా చేసుకున్న సాధకుడే నిజమయిన బలశాలి. అదే గీతాచార్యుడు ప్రవచించిన సమస్థితి. మనసు కోరిన ప్రతీది కావాలనుకోవడం కాకుండా ఏది పరిమితమో గ్రహించి పొందడాన్నే మనో నిగ్రహం అంటారు.

మనసును జయిస్తే సమస్త ప్రపంచాన్నే గెలిచినట్లే అంటారు ఒక సుప్రసిద్ధ తత్వవేత్త. ఈ జగత్తులో కష్టం సుఖం అన్నీ మనకు మనం ఏర్పరుచుకున్నవే! అందుకు సాధన అవసరం. పాడగా పాడగా పాలగాడు.

రాయగా రాయగా రాతగాడు అన్నట్లు మనసుకు మనం ఏది అలవాటు చేస్తే అక్కడే కుదురుకుంటుంది. మనకు ప్రసాంతతను అందిస్తుంది. అపుడు మనకు ఏమి కావాలో అనేది అర్థమవుతుంది. తద్వారా మనం ఆశించిన విలియాలన్నీ మన సొంతమవుతాయి. మనసు శక్తివంతమయితే ఓడించేవారుండరు.

కాంతివిహీనమయితే మాత్రం ఓటమి మన చుట్టమే అవుతుంది అనేది నిజం. జ్ఞానాన్ని స్వీకరించేందుకు మనసు అనుకూలంగా ఉన్నపుడు మానవుడు సాధించలేనిది ఏమీ ఉండదు.

బలహీనమయిన మనసు అపజయాలకు, ఆత్మన్యూనతకు దారితీస్తుంది. సామాన్యుల జీవితాలు చాలా వరకు ఇదే దారిలో ఉండగా మహనీయుల జీవితాలు అంతటి పేరు ప్రఖ్యాతులను పొందడానికి కారణం కేవలం మనసు వారి ఆధీనంలో ఉండటమే అని తెలుసుకుని తదనుగుణంగా మనం నడుచుకుంటే ప్రతిరోజు ఆనందం మనదే!!

గ్రామాలను అభివృద్ధిలో ముందుంచాలి

–మొక్కలను నాటి కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలి: ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): గ్రామాల సమగ్రాభివృద్ధికి సర్పంచ్‌లు కృషి చేయాలని, అందుకు తనవంతుగా కృషి చేస్తానని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ పథకాలతో సర్పంచ్‌లు గ్రామాల్లో మంచి పాలన అందించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయనున్నట్లు తెలిపారు. కెసిఆర్ బర్త్‌డేను పురస్కరించుకుని పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరిసేందుకు ఇదొక్కటే మార్గమని అన్నారు. మొక్కలను నాటి కెసిఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన ప్రతి గ్రామ పంచాయతీకి బీటీ రోడ్డు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి గ్రామ పంచాయతీకి రూ.16లక్షలతో పంచాయతీ భవనాలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రూ.10లక్షలు శ్మశాన వాటికల నిర్మాణానికి మంజూరు చేస్తామని ప్రకటించారు. మండలంలో ప్రతి నిరుపేదకు డబుల్‌బెడ్రూం మంజూరు చేస్తామని, మార్చి నెల చివరి వరకు ఇంటింటికి తాగు నీరు అందిస్తామన్నారు.

పురపాలికల అభివృద్ధికి కృషి

–ప్రాథమిక సౌకర్యాలపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే

పెద్దపల్లి,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): పట్టణాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కొత్త మున్సిపాలిటీ అన్నింటా పోటీ పడి ముందుకు సాగేలా అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఇందుకోసం పక్కాగా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ కార్యక్రమాన్ని వారంలోగా చేపట్టాలని సూచించారు. గతంలో రూర్బన్ పథకంతోపాటు, పెండింగ్ వర్కులపై చేసిన తీర్మాణాలను రద్దు చేసి నూతనంగా చేపట్టాలనీ ఆదేశించారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు. రోడ్డుకు అడ్డంగా మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలను తొలగించేందుకు విద్యుత్ అధికారులకు సహాయం తీసుకోవాలని సూచించారు. రూర్బన్ పథకంలో ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయని నిధులున్న పనులు చేయించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. అధికారులను పనిచేయించే భాద్యత స్థానిక నేతలు తీసుకోవాలని సూచించారు. అధికారుల పనీతీరుపై ఆసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ ఏర్పడి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే తెలంగాణ రాష్ట్రం వృద్ధిలోకి వెళ్తుందనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా మురికి కాలువలు ఉండకుండా ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలనీ, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా గ్రామాల్లో అంతర్గత రహదారులన్నీ 24 ఫీట్ల పైబడి ఉండేలా చూసుకోవాలని వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా గెలుపొందిన వారంతా ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సాధ్యమైనంత మేరకు అంతర్గత రహదారులను వెడల్పు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న కెసిఆర్

–పంటలు పండిచి నమ్మకాన్ని నిలబెట్టండి: గొంగిడి సునీత

యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం అందిస్తోన్న ఉచిత ఆర్థికసహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. ఎరువులు, విత్తనాలకు, ఇతర వ్యవసాయ పనులకు మాత్రమే సాగు పెట్టుబడిని వినియోగించుకోవాలన్నారు. రైతుబంధు పథకంతో వ్యవసాయ రంగంలో సరికొత్త వెలుగులు రానున్నాయని, సాగు కోసం దళారుల వద్దకు, వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లి అప్పులు చేసే సమస్యల నుంచి సీఎం కేసీఆర్ గట్టెక్కించారని అన్నారు. రైతులకు ఉచితంగా పెట్టుబడిని అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. దేశంలోనే రైతులను ఆదుకొని, వారికి ప్రయోజనం కలిగించే విధంగా సీఎం కేసీఆర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడిని ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వడం ద్వారా వారి కష్టాలనుంచి గట్టెక్కించిందన్నారు. ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలను పకడ్బందీగా రూపొందించిందని అన్నారు. రాష్ట్రంలో ప్రతీ రైతుకు ఒకే ఖాతా నంబర్ ఉంటుందన్నారు. దీని వల్ల ఒకరి ఖాతా నంబర్ ఇంకొకరికి ఉండబోదన్నారు. ధరణి వెబ్‌సైట్‌లో అన్ని వివరాలు పొందుపర్చారన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎవరైనా తాకట్టుపెట్టుకున్నా, రైతులు తాకట్టుపెట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకంలో వారసత్వంగా, క్రయవిక్రయాల ద్వారా ఏమైనా మార్పులు జరిగితే వాటిని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పిస్తే ధరణి వెబ్‌సైట్‌లో కొత్త మార్పులను అప్‌లోడ్ చేస్తారన్నారు. ఫిర్యాదు లన్నీ సక్రమంగా నమోదు చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

కెసిఆర్ నమ్మకాన్ని నిలబెట్టండి

–సస్యవిప్లవం తెచ్చేలా పథకాలు: జోగు

ఆదిలాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): రైతులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే జోగు రామన్న సూచించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమాన్ని రైతుకు స్వర్ణయుగంగా అభివర్ణిస్తూ ప్రతీఒక్కరూ సాగు సహాయాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని సుసంపన్నం చేయాలని అన్నారు. తద్వారా అధిక ఉత్పత్తులు సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే వ్యవసాయ రంగంలో నంబర్‌వన్‌గా నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై

ఉందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని చెక్కుల పంపిణీ ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందుతుందని తెలిపారు. వానాకాలం సీజన్‌కు ముందుగానే రైతులు వారికి ఇష్టమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందని, వ్యాపారులు మాటలు నమ్మకుండా మేలు రకమైన విత్తనాలను తీసుకోవాలని సూచించారు. రైతులు ప్రభుత్వం అందజేస్తున్న పెట్టుబడి డబ్బులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. రైతులు ఇష్టానుసారంగా ఎరువులను వాడి డబ్బులు వృథా చేసుకోవద్దని వ్యవసాయ క్లస్టర్ పరిధిలో భూసార పరీక్షలు నిర్వహించుకుని వాటి ఆధారంగా ఎరువులను పంటలకు వినియోగించాలని కోరారు.

నకిలీ వీసాల ముఠా గుట్టురట్టు

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నకిలీ వీసాలు తయారు చేస్తున్న ముఠా సభ్యులను శంషాబాద్ ఎస్‌వోటీ బృందం అదుపులోకి తీసుకుంది.

నకిలీ వీసాలు తయారు చేసి దుబాయ్, కువైట్ తో పాటు ఇతర దేశాలకు 30 మంది అమాయకులను పంపినట్లు గుర్తించారు. శంషాబాద్ విమానాశ్రయం కేంద్రంగా ఈ దందా కొనసాగించారు. ఏడుగురు ముఠాసభ్యులను అరెస్టు చేసిన ఎస్‌వోటీ పోలీసులు నిందితుల నుంచి రూ.2 లక్షల నగదు, 16 పాస్‌పోర్టులు, 13 నకిలీ వీసాలు, 23 స్టాంప్ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు.

కందిపోతున్న అన్నదాతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15:బ్యాంకులను ముంచినోళ్లను..కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను చూస్తుంటే రైతులకు ఎంత చేసినా తక్కువే. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే ప్రపంచానికే ప్రమాదం. ఇది గమనించి పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం భారంగా మారుతోంది. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళనలు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదు. తాజాగా మరోమారు కందిరైతులు రోడ్డెక్కారు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగారు. గతంలో ఎర్రజొన్న ,పసుపు రైతుల ఆందోళనలు చూశాం. ఇప్పుడు మళ్లీ కంది రైతులు ఆందోళనలకు దిగారు. మొన్నటికి మొన్న పసుపు, మిర్చి,పత్తి రైతుల ఆందోళనలు చేపట్టారు. మార్కెట్లో కంద పప్పుల ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకుచేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఇలాంటి ఆందోళనలు లేకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించడం లేదు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా పట్టింపు లేకుండా పోయింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు పంటలు అమ్ముకోవడానికి ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. తాజాగా రైతులు పండించిన కందులను కొనాలంటూ నారాయణపేట, సిద్దిపేట జిల్లాల్లో రైతులు ఆందోళనకు దిగారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రెండో రోజు రైతులు రాస్తారోకో చేపట్టారు. కందులు కొంటామని మార్క్‌ఫెడ్ అధికారులు టోకెన్లు ఇచ్చి చేతులెత్తేయడంతో మొదటిరోజు రాస్తారోకో చేశారు. దాంతో కందులు కొంటామని అధికారులు హామీ ఇచ్చారు. రెండో రోజు సైతం కొనుగోలుకు అధికారులు ముందుకు రాకపోడంతో ఆగ్రహంతో రైతులు తిరిగి రోడ్డుపైకి చేరుకున్నారు. రైతులను మోసం చేయటం సరికాదని, కలెక్టర్ వచ్చి కొనుగోళ్లపై స్పష్టమైన హామీ ఇస్తేనే రాస్తారోకో విరమిస్తామంటూ ఐదు గంటలపాటు బైఠాయించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన కందులను అధికారులు కొనడం లేదనిఆఫీసు ఎదుట రైతులు ఎడ్లతో సహా వెళ్లి ఆందోళన చేశారు. అన్ని పత్రాలు తీసుకు వచ్చిన తర్వాత మాయిశ్చర్12 శాతం లేదంటూ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. చేర్యాల వ్యవసాయ మార్కెట్‌లో అమ్మకానికి తెచ్చిన కందులను కొనుగోలు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో రైతులు మార్కెట్ ముందు ధర్నా నిర్వహించారు. ఆన్ లైన్‌లో రైతుల వివరాలు లేవనే సాకుతో కందులను కొనుగోలు చేయడం లేదని బెజ్జంకి మార్కెట్ యార్డులో కంది రైతులు ఆందోళన చేశారు. ఇకపోతే కౌలు రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయకపోవడంతో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో రాస్తారోకోకు దిగారు. కౌలు రైతులు తెచ్చిన పత్తి కొనుగోలు చేయమని, సుల్తానాబాద్ మార్కెట్ పరిధి రైతుల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తామని షరతు విధించారు. పత్తి వాహనాలతో రైతులు శుక్రవారం ఉదయం రాగా మధ్యాహ్నం దాటినా కొనుగోలు చేయలేదు. ఏఎంసీ అధికారుల వైఖరికి నిరసనగా రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో కరీంనగర్, గోదావరిఖని మార్గంలో చాలాసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇవన్నీ మనకు కనిపిస్తున్న ఆందోళనలు మాత్రమే. ఎంతోకాలంగా రైతులు పంటల సమయం ఓల తగిన విధంగా కొనుగోళ్లు జరగడం లేదని ఆందోళన చెందుతూనే ఉన్నారు. దేశంలో కనుక రైతులు అలిగి... ఈ దండగమారి వ్యవసాయం మన కెందుకులే అని అనుకుంటే ఏమవుతుందో పాలకులు ఆలోచించాలి. నష్టాలతో సేద్యం చేయడమెందుకులే అని అన్నదాత ఆలోచిస్తే నోట్లోకి ముద్ద దిగదని గుర్తుంచుకోవాలి. అందరిలాగే తానూ ఏదో పట్నం వెళ్లి

పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించుకుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. నోట్లోకి ముద్ద దిగేదెలా.. తలచుకుంటేనే భయం వేస్తుంది. వ్యవసాయం పడావుపడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరవిగా రుణాలు ఇవ్వడం.. ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావారణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి.వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భావన కలిగించాలి. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా ఉన్నా..పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు నైరాశ్యం లేకుండా చేయగలగాలి. తెచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్కగలదు.

రైతులు బాగుపడితేనే దేశం బాగుంటుంది

తెలంగాణలో ప్రోత్సాహకాలతో కెసిఆర్ అండ
మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి
అప్పుడే సంపూర్ణ సహకారం అందుతుంది

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): రైతులు బాగుపడితే మొత్తం గ్రామమే బాగుపడుతుంది. తెలంగాణలో ఇదే జరగబోతున్నది. ఆరు దశాబ్దాల పోరాటం,అమరుల త్యాగ ఫలితం, సిఎం కేసిఆర్ నాయకత్వంలో ఎంతో కష్టపడి తెచ్చుకున్నతెలంగాణను ఇష్టపడి అభివృద్ధి చేసుకునేందుకు సిఎం కేసిఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. గత ఆరేళ్లలో తన పరిపాలన దక్షతతో చేపట్టిన పథకాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. అందరి దృష్టి తెలంగాణ వైపు ఆకర్షించేలా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వ్యవసాయం పరిస్థితి,ప్రస్తుత వ్యవసాయ పరిస్తితి చూస్తే మనకు తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. గతంలో రైతులకు కనీసం నాలుగుగంటలు కూడా కరెంటు రాక, విత్తనాలు, ఎరువులు దొరకక చెప్పులు క్యూలో పెట్టి ఎదురు చేసే రోజులను అప్పుడే ఎలా మరచిపోగలం. రాష్ట్రం లోని రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసేందుకు ఏ దేశంలో, ఏ రాష్ట్రంలోని లేని విప్లవత్మాకమైన పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతుబంధు పథకాన్ని తెలంగాణ అమలు చేయడంతో వ్యవసాయం నిజంగా పండగలా సాగుతోంది. అయితే మార్కెటింగ్ వ్యవస్త ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ముకోలేక పోతున్నారు. రైతు అలిగితే మంచిది కాదని ఆయనకు తెలుసు. పాలకులు అన్నవారు ఇలాంటి ఆలోచనే చేయాలన్న విధంగా రైతుబంధుతో కెసిఆర్ ఆర్థికంగా అండగా నిలిచారు.

తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం రైతులు నైరాశ్యంలో మునగకుండా చేసింది. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేందుకు నిలిచింది. రైతులు కన్నీరు పెట్టకుండా కెసిఆర్ తోడ్పాటు అందించారు. ఆయన ఇచ్చి ప్రోత్సాహం ఇప్పుడు వారిలో ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేస్తుంది. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రతిఒక్కరైతు రుణపడి ఉంటారు. కమిషన్లకు కక్కుర్తి పడి, ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా లక్షకోట్లు ఖర్చుపెట్టి నిధులు దిగమింగిన వారికి ఈ పథకం ద్వారా కనువిప్పు కాకున్నా రైతులకు మాత్రం అర్థం అయ్యింది. కేవలం ఓట్ల దృష్టితో చూసే వారికి ఇది ఓట్ల పండగ లాగనే ఉంటుంది. ఇది ఓట్లు కొల్లగొట్టే పథకమే అనిపిస్తుంది. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని ఆలోచని, ఊహించని పథకం ఇదని చెప్పవచ్చు. ఈ పథకంతో సిఎం కేసిఆర్ దేశానికి కొత్త దారి చూపారు. రైతులను ఆదుకునేందుకు ఎలా బాటలు వేయాలో చెప్పారు. కొత్త చరిత్రకు నాంది పలికారు. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ గొప్ప ఆశయంతో తీసుకొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓ ముందడుగు మాత్రమే. చెరువుల పునురుద్ధరణ కార్యక్రమాలు పూర్తయి, ప్రాజెక్టులు సాకారం అయితే గ్రామీణ ఆర్థికవ్యవస్థ మళ్లీ గాడిన పడుతుంది. మూలనపడ్డ కులవృత్తులకు జీవం వస్తుంది. తొలుత తెలంగాణలో పగటి పూట 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను వ్యవసాయానికి ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయనో లేదా వీజులు ఎగిరిపోయాయనో సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలను ఒక్కటంటే ఒక్కటి కూడా చూడలేదు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించే ఏకైక రాష్ట్రంగా తెలంగాణను దేశంలో ముందువరసలో నిలబెట్టారు. అదేవిధంగా రైతులకు లక్ష రూపాయలలోపు పంట రుణాల మాఫీని కూడా చేసిచూపారు. ఏ ఒక్క రైతు కూడా ఎరువులు, విత్తనాల కోసం క్యూలైన్లలో నిలబడే ఖర్మ లేకుండా చేశారు. ఇక నాతెలంగాణ కోటి ఎకరాల మాగాణా అన్న నినాదం ఎత్తుకున్న సిఎం కేసిఆర్ దీనిని నిజం చేసేందుకు ప్రాజెక్టులను జెట్ వేగంతో నిర్మిస్తున్నారు. కాళేశ్వరం, దేవాదుల పనుల వేగం చూసి అందరూ ఆశ్చర్య పోతున్నారు. ఈ ప్రాజెక్టులు కూడా పూర్తి అయితే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలు మారుతాయి. గ్రామాలు మళ్లీ జీవం పొందుతాయి. ఆర్థికంగా నిలదొక్కుకుంటాయి.

అస్ట్రేలియాలో ఘనంగా సీఎం కేసీఆర్ హరిత జన్మదిన వేడుకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15: సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకుని అస్ట్రేలియాలోని సిడ్నీ, అడిలైడ్ , మెల్‌బోర్న్, కాన్‌బెర్రా, బ్రిస్బేన్, గోల్డ్ కోస్ట్ , బెండీగో, బల్లార్ట్ నగరాలలో టీఆర్ఎస్ అస్ట్రేలియాశాఖ సీఎం హరిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించింది.

టీఆర్ఎస్ అస్ట్రేలియాశాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులందరూ ఒక్కొక్క మొక్క నాటి సీఎం కేసీఆర్ హరిత జన్మదిన వేడులను ఘనంగా నిర్వహించారు. రాజేశ్ రాపోలు ఆధ్వర్యంలో సిడ్నీలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రవి యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, సాయిరాం ఉప్పు, రవి సాయల ఆధ్వర్యంలో అడిలైడ్, బ్రిస్‌బేన్, మెల్‌బోర్న్, కాన్‌బెర్రాలో సీఎం పుట్టినరోజు వేడుకలు జరిగాయి. నాడు ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించి నేడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వయనింపజేస్తున్న సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాసర్ల నాగేందర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ చింతామణి, రవి శంకర్ ధూపాటి, లక్ష్మణ్ నల్లాన్, పరశురామ్ ముతుకుల, సంగీత ధూపాటి, జశ్వంత్ కొడారపు, ప్రకాష్ హనుమంత, వరుణ్ నల్లెల్ల, సాంబశివారెడ్డి, అజాజ్ మొహ్మద్, గుల్షన్, స్మృతి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

కీలకంగా మారిన సీసీకెమెరాల పాత్ర

పలు కేసుల్లో త్వరగా నిందితుల పట్టివేత
శాంతి భద్రతల పరిరక్షణలోనూ ముఖ్య భూమిక

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరాగా ఫలితాలు వస్తున్నాయని డీజీపీ మహేందర్ రెడ్డి కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించగలిగినామని మహేందర్ రెడ్డి తెలిపారు.

సీసీ కెమెరాలు అలసిపోయేవి కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదన్నారు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయని డీజీపీ తెలిపారు. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్

పిసిసి రేసు కోసం కాంగ్రెస్‌లో పోటీ

ఎవరికి వారు తామే అర్హులమంటూ ప్రచారం
త్వరలోనే పదవిని భర్తీ చేస్తారన్న ఊహాగానాలు

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు అందిర దృష్టి పిసిసి అధ్యక్ష పీఠంపైనే ఉంది. ఎవరికి వారు కాంగ్రెస్ అధిష్టానాన్ని కలసి తమకే పిసిసి పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. దీనికితోడు ఉత్తమ్ పదవీ కాలం ముగియడం,ఆయన తప్పుకుంటానని ఇప్పటికే పత్రికటించడం జరిగింది. తెలంగాణలో సిఎం కెసిఆర్‌ను ఎదుర్కొనే ధీటైన నాయకుడి కోసం చూస్తున్నట్లు సమాచారం. ఈ కోవలో పలువురి పేర్లు తెరపైకి వస్తున్నాయి. త్వరలోనే టీపీసీసీకి కొత్త అధ్యక్షుడిని ప్రకటించేందుకు ఏఐసీసీ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డిని పార్టీ పదవి నుంచి తప్పించి కొత్త వారిని నియమించాలని పార్టీ అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా ప్రచారం జరుగుతున్నది.

అంతో, ఇంతో పార్టీ ఎదిగేందుకు అవకాశం ఉన్న రాష్ట్రం కావడంతో పార్టీని పటిష్టం చేయాలంటే టీపీసీసీ అధ్యక్షుడిని మార్చాలనే నిర్ణయానికి ఏఐసీసీ వచ్చిందని తెలుస్తున్నది. ఎప్పటినుంచో టీపీసీసీ అధ్యక్షుడిని మార్చాలని పార్టీ నేతలు ఎంత మొత్తుకున్నా అధిష్టానం పట్టించుకోలేదు. ఇక అన్ని ఎన్నికలు అయిపోవడంతో టీపీసీసీ అధ్య క్షుడిగా కొత్తవారిని నియమించాలని పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోవైపు ఇటీవలే టిడిపి నుంచి కాంగ్రెస్‌లో చేరి, ఎంపిగా గెలుపొందిన రేవంత్ రెడ్డి కూడా ముందు వరుసలో ఉన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పదవిని ఆశిస్తున్నారు. వృద్ధనేత వి హెచ్ కూడా బిసి కోటా అంటూ డిమాండ్‌ను తీసుకుని వస్తున్నారు. ఎస్సీ కోటాలో మల్లు భట్టి విక్రమార్క కూడా పోటీ పడుతున్నారు. తాజాగా సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు టీపీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం ఆయన పేరును నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో మరో నాలుగు సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికలు లేవు. మధ్యలో ఎమ్మెల్సీ ఎన్నికలు తప్ప మరేమి లేకపోవడం గమనార్హం. 2018 జరిగి న ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, వామపక్షాలతో కలిసి మహాకూటమిగా ఎన్నికల బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున దెబ్బతిన్నది.

కేవలం 21 స్థానాలకే సరి పెట్టుకోవాల్సి వచ్చింది. గెలిచిన ఆ కొద్ది మంది అయిన పార్టీలో ఉన్నారా అంటే అందులో సగానికి పైగా టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. గెలిచిన వారు టిఆర్ఎస్‌లోకి వెళుతుననా వాళ్లను నిలువరించలేకపోయారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు లేకుండా సొంతంగానే బరిలోకి దిగిన కాంగ్రెస్ మూడు ఎంపీ స్థానాల్లో గెలుపొందింది. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌పార్టీ మెజారిటీ స్థానాలను దక్కించుకోలేక చతికిలపడింది. ప్రస్తుతం జరుగుతున్న సహకార సంఘాల ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ పార్టీ పైచేయి సాధించే అవకాశాలున్నాయి. టీపీసీసీ అధ్యక్ష పదవి కోసం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, జగ్గారెడ్డి, వి. హన్మంతరావు, మల్లు భట్టి విక్రమార్కలతో పాటు ,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పోటీ పడుతున్నారు. రెండు నెలలుగా శ్రీధర్‌బాబు ఢిల్లీ నాయకత్వానికి టచ్‌లో ఉంటూ వస్తున్నారు. పలుసార్లు ఢిల్లీకి వెళ్లి ఆయన రాహుల్ గాంధీని కలిసినట్లు సమాచారం. టీపీసీసీ అధ్యక్ష పదవిని రెడ్డి సామాజిక వర్గానికి గాకుండా ఇతర వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని పార్టీ భావిస్తున్నది.

రెడ్డి సామాజివర్గంలో ఎవరికి ఇచ్చినా ఇబ్బందులు తలెత్తవచ్చని, ఇప్పుడు ఆ పదవిని ఆ వర్గానికి ఇవ్వకపోయినా పార్టీపరంగా పెద్దగా నష్టం జరిగేదేమి ఉండదని పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో రెడ్డియేతర సామాజిక వర్గానికి చెందినవారికే ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. హన్మంత రావు వయసురీత్యా వృద్ధుడు కావడం, శ్రీధర్‌బాబు యువకుడు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆయనకే టీపీసీసీ పదవిని కట్టబె ట్టాలనే యోచనలో పార్టీ ఉన్నట్లుగా తెలుస్తున్నది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, 12 నియోజకవర్గాల్లో టీఆర్ఎస్ గెలవగా, మంథని నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి శ్రీధర్‌బాబు గెలుపొందడం విశేషం. కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా శ్రీధర్‌బాబునే నియమిస్తారని ప్రచారం జరిగినప్పటికీ దళితులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో మల్లు భట్టి విక్రమార్కకు అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఆయన టీపీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. ప్రధానంగా రేవంత్‌రెడ్డి పేరు వినిపిస్తున్నప్పటికీ ఆయనకు ఆ పదవిస్తే సీనియర్లు పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఉందని పార్టీవర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. మరోవైపు టీపీసీసీ అధ్యక్ష పదవి రేసులో తాను సీరియస్‌గానే ఉన్నానని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్‌సీ కుంతియానూ కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శివరాత్రి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కలవనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా ఇప్పుడు పిసిసి కోసం పోటీ పెరగిందనే చెప్పాలి.

కోర్టు ఆదేశాలపై అప్రమత్తంగా ఉండాలి..

హైదరాబాద్, ఫిబ్రవరి 15: కోర్టు ఆదేశాలు, కేసులపై ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని హెచ్ఎండీఏ సెక్రటరీ కె.రాంకిషన్ స్పష్టం చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్ అర్వింద్‌కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం తార్నాకలోని హెచ్ఎండీఏ ప్రధానకార్యాలయంలో ఉద్యోగులకు లీగల్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి రాంకిషన్ మాట్లాడుతూ.. కోర్టులో పిటీషన్ పడిన వెంటనే స్టాండింగ్ కౌన్సిల్‌కు సమాచారం తెలుస్తుందని, కోర్టు పిటీషన్లకు 90రోజుల్లోగా స్పందించని పక్షంలోనే వివాదం ముదురుతుందని వివరించారు. కోర్టు ఇచ్చిన టైమ్ షెడ్యూల్‌ను తప్పనిసరిగా ఫాలో కావాలని సూచించారు.

నోటీసులను కేవలం స్పీడ్‌పోస్టు, రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన వాటి తాలూకు వివరాలను భద్రపరచాలని తెలిపారు. ఔటర్ ప్రాజెక్టు, కోకాపేట ల్యాండ్ కేసుల్లో హెచ్ఎండీఏకు అనుకూలంగా తీర్పులు రావడానికి మన వద్ద ఉన్న రికార్డులను సరైన సమయంలో న్యాయస్థానాల దృష్టికి తీసుకురావడం వల్లే సాధ్యమైందని చెప్పారు. కార్యక్రమంలో ప్లానింగ్ డైరెక్టర్ కె.శ్రీనివాస్, జి. నరేంద్ర, ఇన్‌చార్జి చీఫ్ఇంజినీర్ మహ్మద్ మాజీద్ షరీఫ్, ఎస్ఈ షేక్ ముజఫర్ ఇమామ్, సీహెచ్ పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో కార్యదర్శుల నిర్లక్ష్యం

చర్యలకు సిద్ధం అవుతున్న అధికారగణం
ఆందోళనలో గ్రామ కార్యదర్శులు

ఆదిలాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఇప్పటికే పనిభారం మోయలేమంటూ పలువురు పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగానికి రాజీనామా చేసి ఇతర మార్గాలను చూసుకుంటున్నారు. కొత్త చట్టం ప్రకారం మొక్కల సంరక్షణ బాధ్యత పూర్తిగా కార్యదర్శుల పైననే పెట్టడంతో ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. అయిన ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే అమలు చేసింది. దీంతో గ్రామాల్లో పకడ్బంధీగా హరితహార కార్యక్రమం కొనసాగుతుందని అందరు భావించారు. అయితే దీనికి భిన్నంగా జిల్లాలో హరితహారం కార్యక్రమం తీరు కనిపిస్తుంది. నూతన పంచాయతీ చట్టం ప్రకారం విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన గ్రామ కార్యదర్శులను తొలగించే అధికార జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది. ముఖ్యంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా 85 శాతం మొక్కలను రక్షించని వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. హరితహారం పట్ల నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి టి.సాయిబాబా హెచ్చరించారు. చట్టప్రకారం గ్రామాల్లో నాటిన మొక్కల్లో 85 శాతం మొక్కల సంరక్షణ బాధ్యత కార్యదర్శుల పైనే ఉంటుంది. గ్రామీణా భివృద్ధి శాఖ నివేదిక ఆధారంగా కార్యదర్శులపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో హరితహారం పథకం కింద నాటిన మొక్కల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను రూపొందిస్తున్నామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రాథోడ్ రాజేశ్వర్ అన్నారు. కలెక్టర్ ఆమోదంతోనే తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. మొక్క నాటినప్పటి నుంచి ఎదిగే వరకు దానిని కాపాడే బాధ్యత పూర్తిగా గ్రామ పంచాయతీ కార్యదర్శిపై ఉంటుందని నూతన పంచాయతీ చట్టం చెబుతుంది. సీజన్ ముగిసిపోయి మూడు మాసాలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకాడుతున్నారు. కొత్త పంచాయతీ చట్టాన్ని రూపొందించిన పకడ్బందీగా అమలు చేయకుంటే జిల్లాలో హరితహార కార్యక్రమం విజయవంతం కావడం అనుమానంగానే కనిపిస్తుంది. రూపొందించిన నివేదికను గ్రామీణాభివృద్ధి శాఖ కలెక్టర్ ఆమోదంతో పంచాయతీ అధికారులకు అందజేస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు.

పల్ఎలె ప్రగతితో గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన ఆశించిన ఫలితం కనిపించ లేదు. అక్కడక్కడ మొక్కలను బ్రతికించేందుకు బ్రీగార్డు ఏర్పాటు చేసిన పర్యవేక్షణ లేక కనిపించకుండానే పోతున్నాయి. దీనికి తోడు పంచాయతీ కార్యదర్శులకు విధుల భారం పెరిగి పోవడంతో మొక్కల సంరక్షణ పై దృష్టి సారించలేక పోయారు. చివరకు 85శాతం లక్ష్యం చేరుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా అధికారులు సిద్ధం కావడంతో ఆయా పంచాయతీల కార్యదర్శుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. జిల్లాలో 467 గ్రామ పంచాయతీలకు కార్యదర్శులను నియమించి హరితహార కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా చేపట్టాలని నిర్ణయించింది. నాటిన మొక్కలలో కనీసం 85 శాతం మొక్కలను కాపాడే బాధ్యత గ్రామ పంచాయతీ కార్యదర్శులపై ఉందని పంచాయతీ చట్టంలో స్పష్టంగా పేర్కొంది. లక్ష్యం చేరని గ్రామ కార్యదర్శులపై చర్యలు ఉంటాయని హెచ్చరించింది. దీంతో కొందరు గ్రామ కార్యదర్శులు అప్పట్లో ఆందోళన వ్యకతం చేశారు. మొక్కలను కాపాడే బాధ్యత పూర్తిగా కార్యదర్శుల పైనే ఉందని చట్టం చెబుతున్నా..అమల్లో మాత్రం చిత్తశుద్ధి కనిపించడం లేదు. కొన్ని గ్రామాల్లో మొక్కలు నాటిన ఇప్పటి వరకు గుర్తించే కార్యక్రమం పూర్తికాలేదు. మొక్కల సంరక్షణపై పదే పదే హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శుల పై చర్యలు తీసుకునేందుకు సమగ్రమైన నివేదికలు రూ పొందించి కలెక్టర్ ఆమోదంతో చర్యలు తీసుకునేందుకు గ్రా మీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సిద్ధమవుతున్నారు.

17న పెద్ద ఎత్తున మొక్కలు నాటుతాం

కెసిఆర్‌కు కానుకగా అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం
వెల్లడించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం వినూత్న పథకాలతో ముఖ్య మంత్రి కేసిఆర్ అందరి ఆదరాభిమానాలను చూరగొంటున్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. 17 కెసిఆర్ జన్మదినం పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా లక్షల్లో మొక్కలు నాటాలని నిర్ణయించామని అన్నారు. అటవీశాక ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కెసిఆర్‌కు ఇదే బర్త్‌డే కానుకని అన్నారు. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం బంగారు తెలంగాణకు బాటలు వేస్తోందని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనం పెండంతో పాటు రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రమాదాలకు తావు లేని రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని, సాహసోపేత నిర్ణయాలతో కేజీఆర్ తెలంగాణ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు రైతులకు ఎంతో బాసటగా ఉంటున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్‌లతో పేద కుటుంబాల్లోని ఆడ పిల్లలకు ఎంతో అండగా ఉంటున్నాయన్నాయని చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు చోటివ్వకుండా తెలంగాణ ప్రజలందరికీ ప్రయోజ నాలు చేకూర్చాలన్నదే కెసిఆర్ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహార కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లాలో జోరుగా సాగిందన్నారు. గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించింది. ఇందులో హరితహార కార్యక్రవానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చింది. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక నర్సరీలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట

అత్యధికంగా గిరిజన గురుకులాలు తెలంగాణలోనే
సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో స్పీకర్ పోచారం

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ గిరిజనులు అభివృద్ధికి, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారని స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. అత్యధిక గిరిజన గురుకులాలు ఏర్పాటు చేశారమన్నారు. గిరిజన సంక్షేమ సంఘం – సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 281 వ జయంతి ఉత్సవాలు జరిగాయి. సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజన ఆరాధ్య దైవం కాదు...అందరి ఆరాధ్య దైవమని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అధికారికంగా తెలంగాణలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతన మన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక సంత్ సేవాలాల్ గుళ్లు ఉన్నాయని స్పీకర్ తెలిపారు.

రాష్ట్ర గిరిజన ప్రజలందరికీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్.. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 281వ జయంతి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే అందరికంటే గొప్పగా, ఆదర్శవంతంగా పాలిస్తున్నారని మంత్రి సత్యవతి అన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని కులాలు, మతాలను సమానంగా గౌరవిస్తూ సంప్రదాయాలను, ఆచారాలను కాపాడుతున్నారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా జరుపుకునే విధంగా ఏర్పాట్లు చేశామని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. బంజారాహిల్స్ లో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోతే అక్కడ దాదాపు 100 కోట్ల రూపాయల విలువైన భూమిని కేటాయించి అక్కడ బంజారా భవన్, కొమురం భీమ్ భవన్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. త్వరలోనే ఆ భవనాలను సీఎం కేసీఆర్ గారి చేతుల మీద ప్రారంభించనున్నట్లు మంత్రి సత్యవతి తెలిపారు. 300 ఏళ్ల క్రితమే మనం ఎలా జీవించాలో చెప్పిన గొప్పవారు సంత్ సేవాలాల్, కానీ దురదృష్టవశాత్తు అన్ని తెలిసి కూడా సంత్ సేవాలాల్ మహారాజ్ చెప్పినవి పాటించడం లేదని మంత్రి తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి సత్యవతి అన్నారు. బంజారాలను ఇన్ని రోజులు ఓటు బ్యాంకు గా అన్ని రాజకీయ పార్టీలు వాడుకుంటే... సీఎం కేసీఆర్ మాత్రం బంజారాహిల్స్ లో వారికి ఎకరం భూమిలో బంజారా భవన్ నిర్మిస్తున్నారు, తండాలను గ్రామ పంచాయితీలుగా చేశారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బంజారాలు అంటే నాడు బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతులన్నారు. గిరిజనులకు అత్యధిక గురుకులాలు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్ గారిదేనన్నారు. హోమ్ శాఖ మంత్రి శ్రీ మహమూద్ అలీ, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్, ఎంపీలు బీబీ పాటిల్, మన్నే శ్రీనివాస్ రెడ్డి, మీర్ పేట మేయర్ దీప్ లాల్, రాష్ట్ర సమాచార కమిషనర్ గుగులోత్ శంకర్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, గురుకులాల కార్యదర్శి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బిజెపి జాతీయపార్టీ కాదని అంటావా

నిధుల విడుదలపై అబద్దాలు మాట్లాడుతావా
రాజ్యాంగం చదువుకుంటే మంచిది
కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత కృష్ణసాగర్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): దేశంలో చిన్నా, పెద్ద పార్టీలు తప్ప జాతీయ పార్టీలనేవి లేవని, దక్షిణాదిలో అస్సలు ఉనికే లేని బీజేపీని జాతీయపార్టీగా చెప్పలేమని మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా ఆ పార్టీ నేత కృష్ణ సాగర్ రావు తీవ్రంగా స్పందించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, కేంద్ర పన్నుల మీద ట్యూషన్ చెప్పించుకోవాలని అన్నారు. కేటీఆర్ తనకు తాను ఏదో మేధావి అనుకుంటున్నాడు. రాజకీయాలు ఆపి ముందు రాజ్యాంగం చదవాలన్నారు. అవగాహన లేకుండా నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని, బీజేపీ, కేంద్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం బతికేదే కేంద్రం ప్రభుత్వ నిధుల మీదని, రాష్ట్రానికి కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు. కేంద్రం 115 లక్షల కోట్ల రూపాయలను తెలంగాణకు ఇస్తే.. ఆ కేటాయించిన నిధులన్ని రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. బీజేపీ జాతీయ పార్టీ కాదని చెబుతున్న కేటీఆర్.. తమ పార్టీ ఏమైనా టిఆర్ఎస్ పార్టీ అనుకుంటున్నావా అని కృష్ణ సాగర్ ప్రశ్నించారు. 2017లో 1386 కోట్ల రాబడిలో తెలంగాణ ఉందని దొంగ లెక్కలు చెప్పి, చివరకు తెలంగాణ 199 కోట్ల మిగులు బ్జడెట్ అని టీఆర్ఎస్ ప్రభుత్వం తేల్చిందన్నారు. 2018 నాటికి మాత్రం మైనస్ అని చెప్పి తప్పుడు లెక్కలతో ప్రజలను మోసం చేశారన్నారు. షూట్, బూటు వేసుకోనీ మాట్లాడడం కాదని, ప్రెస్ మీట్ లు పెట్టి సోది చెప్పడం ఆపాలని కేటీఆర్, కెసిఆర్ లకు కృష్ణ సాగర్ సూచించారు .కేటీఆర్ మాట్లాడితే చప్పట్లు కొట్టే వాళ్ళు ఉండొచ్చు..కానీ ప్రజలు, మేధావులు అంతా అతను ఏం మాట్లాడుతున్నాడో గమనిస్తూనే ఉంటారన్నారు.

కాళేశ్వరంపై ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారు

–రైతులకు మేలు చేసిందేమీ లేదు: రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): కాళేశ్వరం నుంచి ఏటా 530 టీఎంసీలు ఎత్తిపోస్తామంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని టీఆర్ఎస్ సర్కార్‌పై కాంగ్రెస్ నేత, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 180 టీఎంసీలకు మించి ఎత్తిపోయలేదన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని.. రైతు బంధు ఎన్నికల బందుగా మారిందని విమర్శించారు. రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు వస్తారా అని సవాల్ విసిరారు. లిక్కర్ ధరలు పెంచుతున్న కేసీఆర్.. పంటలకు ధరలు ఎందుకు పెంచడం లేదన్నారు. ఇదిలా ఉంటే.. 'మై హోమ్' రామేశ్వరరావు, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి భేటీ జరగడం వెనక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఉన్నారని.. దానిపై స్పందించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్, రామేశ్వర్‌రావు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదంతా జైజ్యోతి సిమెంట్స్‌ను తిరిగి తెరిపించి.. రామేశ్వర్‌రావుకు ఆర్థిక ప్రయోజనం కల్పించడానికేనన్నారు. మరోవైపు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.. రామేశ్వర్‌రావును మైనింగ్ మినిస్టర్‌తో సమావేశపరిచారన్నారు. లంబాడీలను ఎస్టీల జాబితా నుంచి తొలగించాలో.. ఉంచాలా అన్న దానిపై బీజేపీ వైఖరి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌ను బలహీనపర్చడానికి బీజేపీ, టీఆర్ఎస్‌కు బీటీమ్‌గా వ్యవహరిస్తోందని రేవంత్ అన్నారు.

ఆర్సీబీ లోగో మార్పు

–కొత్త దశాబ్దంలో కొత్త లోగో అంటూ ప్రచారం

బెంగళూరు,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ ఆరంభానికి ఇంకా నెల రోజులకు పైగా సమయం ఉన్న తరుణంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఫ్రాంచైజీ కొత్త లోగోను ఆవిష్కరించింది. మీరు ఎదురు చూసిన క్షణం ఇదే. కొత్త ఆర్సీబీ.. కొత్త దశాబ్దం.. కొత్త లోగో అంటూ పేర్కొంది. అయితే ఆర్సీబీ కొత్త లోగోపై సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫన్నీగా రిప్లే ఇచ్చింది.

ఈసాల లోగో చాలా బాగుంది' అంటూ బెయిర్ స్టో, డేవిడ్ వార్నర్‌ల ఫోటోను పోస్ట్ చేసింది.2008 నుంచి ఆర్సీబీ లోగో మారడం ఇది మూడోసారి. ఆర్సీబీ తమ మార్పుల్లో భాగంగా సోషల్ మీడియా అకౌంట్స్‌లోనూ ప్రొ÷ల్ ఫొటోల్ని మార్చడంపై తీవ్ర గందరగోళం నెలకొంది.

కనీసం ఆర్సీబీ కెప్టెన్ విరాట్ కోహ్లికి సమాచారం ఇవ్వకుండానే వాటిని తొలగించింది ఆర్సీబీ. దీనిపై కోహ్లి సైతం ఆశ్చర?యం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత అసలు విషయం తెలిసి మిన్నుకుండిపోయాడు. అయితే ప్రస్తుతానికి ఆర్సీబీ లోగో మార్చగా, తమ అదృష్టాన్ని మార్చడానికి పేరులో కూడా ఏమైనా స్వల్ప మార్పులు ఉంటాయేమో చూడాలి.

ఇప్పటివరకూ ఒక్క ఐపీఎల్ టైటిల్ కూడా సొంతం చేపసుకోలేకపోవడంతో ఆర్సీబీ మార్పులు చేపట్టడానికి సిద్ధమైంది.

ఢిల్లీ డేర్‌డెవిల్స్ గతంలో తమ ఫ్రాంచైజీ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చడాన్ని ఆర్సీబీ ఉదాహరణగా తీసుకున్నట్లే కనబడుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌గా పేరు మారిన తర్వాత ఆ జట్టు మెరుగైన ఫలితాలు సాధించింది. దాంతో ఆర్సీబీ కూడా తమ ఫేట్‌ను లోగోలతో, పేరుతో మార్చుకోవాలని చూస్తోంది. 2008లో ఐపీఎల్ ప్రారంభమవగా.. ఇప్పటి వరకూ 12 సీజన్లు ముగిశాయి. 2016లో ÷నైల్‌కి చేరిన ఆర్సీబీ.. ఆ తర్వాత పేలవ ప్రదర్శనతో అభిమానుల్ని నిరాశపరుస్తోంది. 2019 సీజన్‌లో వరుస పరాజయాల్ని చవిచూసిన ఆ జట్టు.. కనీసం ప్లేఆఫ్‌కి కూడా అర్హత సాధించలేకపోయింది. ఐపీఎల్ 2020 సీజన్‌లోనైనా టైటిల్‌ను ముద్దాడాలనే పట్టుదలతో ఉంది. మార్చి 29వ తేదీ నుంచి ఐపీఎల్ ఆరంభం కానుంది.

ఐటి దాడులతో వైకాపాకు అందివచ్చిన అస్త్రం

పరస్పర విమర్శలతో వెడెక్కిన ఎపి రాజకీయం
బాబు,లోకేశ్‌లు లక్ష్యంగా వైకాపా విమర్శల దాడి

అమరావతి,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఎపిలో ఇప్పుడు రాజకీయ కాక అందుకున్నది. మాజీ సిఎం చంద్రబాబు నాయుడు మాజీ పిఎస్ శ్రీనివాస్ ఇంటిపై ఐటి దాడుతలో రాజకీయా విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ దాడులతో అధికార వైకాపా ఇప్పుడు బాబు, లోకేశ్ లక్ష్యంగా విమర్శలకు పదను పెడుతోంది. అమరావతి ఉద్యమం పక్కకు పోయి ఇప్పుడు బాబుపై ఉద్యమం ముందుకు వచ్చింది. చంద

కవ్వాల్ అభివృద్ధికి అడుగులు

గ్రామాల తరలింపునకు చర్యలు
అధికారుల హితవుతో దారికొస్తున్న గ్రామస్థులు

నిర్మల్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): నిర్మల్‌జిల్లాలో గల కవ్వాల్ పులుల అభయారణ్యంలో నుంచి రెండు గ్రామాలను ప్రయోగాత్మకంగా తరలించి, పునరావాసం కల్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. వారు గ్రామసభ తీర్మానం ద్వారా పునరావాసానికి ఒప్పుకున్నారు. అదే మండలంలోని కొత్తమద్దిపడగ, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామాల మధ్య గల అటవీశాఖకు చెందిన ప్రాంతానికి తరలించనున్నట్లు నిర్మల్ డీఎఫ్ఓ ఎస్పీ.సుధన్ తెలిపారు. పునరావాసానికి 112హెక్టార్ల భూమిని కేటాయించారు. త్వరలోనే జిల్లా కలెక్టర్, అధికారులతో డీఎల్‌సీ సమావేశం నిర్వహించి, తదుపరి పక్రియ చేపడతామన్నారు. కవ్వాల్ రక్షణకు గ్రామల తరలింపు తప్పనిసరి అయ్యిందన్నారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రాజెక్టు టైగర్' పథకంలో భాగంగా కవ్వాల్ టైగర్ ప్రాజెక్ట్ లోని పై రెండు గ్రామాల్లోని 142 కుటుంబాల తరలింపునకు మొత్తం రూ. 14.20 కోట్లు వ్యయం కానుంది.ఇందులో కేం ద్రం 60 శాతం, రాష్ట్రం 40శాతం భరిస్తుంది. ఈనేపథ్యంలో 2018 అక్టోబర్ 22న కేంద్ర అటవీశాఖ తన వంతుగా రూ.8.52 కోట్లు విడుదల చేసింది. అప్పటి నుంచి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంలో అటవీశాఖ ఉన్నతాధికారులు నిరాసక్తతను ప్రదర్శించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకునే విషయంలోనూ చొరవ చూపకపోవడంతో ఎలాంటి పురోగతి లేకుండా నిలిచిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాది ఫిబ్రవరి 21న జరిగిన అటవీ శాఖ సమావేశంలోనే నిర్మల్ జిల్లాలోని మైనంపేట, రాంపూర్ గ్రామస్తులను తరలించేందుకు 112 హెక్టార్ల అటవీభూమిని డీనోట్ఫి÷ చేసే ప్రతిపాదనలకు కూడా ఆమోదం తెలిపారు.

అది పురోగతి లేకపోవడంతో మళ్లీ తాజాగా ఈనెల ఒకటిన జరిగిన రాష్ట్ర వన్యప్రాణిబోర్డు సమావేశంలోనూ డీనోట్ఫి÷ ప్రతిపాదనపై మరోసారి ఆమోదముద్ర వేయాల్సిన స్థితి ఏర్పడింది. పునరావాసం కల్పిస్తే వెళ్లిపోయేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసినా తమను తరలించడం లేదని ఆ గ్రామాల్లోని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అదీగాకుండా ఇటీవల నిర్మ ల్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఈనెల 3న కొత్త కలెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫారూఖి వచ్చారు. జిల్లా అధికార యంత్రాంగంలో వచ్చిన మార్పు కూడా తరలింపుపై ప్రభావం పడనుంది. అయితే గతేడాదిగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ నుంచి నిర్వాసితుల తరలింపు ముందుకు సాగలేదు. పులులు సంచరించే అభయారణ్యంలోని ప్రధాన అటవీ ప్రాంతం లోని గ్రామాల నుంచి స్థానికులను కదిలించే పక్రియ విఘ్నాలను ఎదుర్కొంటోంది. అక్కడినుంచి ఇరవై గ్రామాలను తరలించాలని తొలుత నిర్ణయించారు.దీనిపై మెజారిటీ గ్రామాల వారు వ్యతిరేకించారు. ఆ తర్వాత పూర్తిగా అడవిలోనే ఉన్న నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్ పంచాయతీ పరిధిలోని మైనంపేట, రాంపూర్ గ్రామాలను తరలించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి, ఆ పక్రియను ప్రారంభించారు. అటవీశాఖ అధికారుల కృషి ఫలితంగా రెండు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, ఊళ్లు ఖాళీ చేయడానికి అనుకూలంగా తీర్మానాలు చేశారు.

గ్రామాల పునరావానం కోసం...అధికారులు రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల వంతున ఒకేసారి నగదు అందజేయడం మొదటిదికాగా, విడిగా పునరావాస గ్రామాన్ని ఏర్పాటు చేసి, ఇళ్లు, భూములు ఇచ్చి, ఇతర సౌకర్యాలను కల్పించి ఇవ్వాలనేది రెండో ప్రతిపాదన, వీటిలో 48కుటుంబాలు మొదటి ఆప్షన్‌ను, 94కుటుంబాలు రెండో ఆప్షన్‌ను ఎంపికచేసుకున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఉండడంతో ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోగా, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పలువురు ఉ పాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళు న్నారు. స్థానికంగా ఉండేవారు వెదురు తడకల అల్లికతో జీవనోపాధిని పొందే ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయ భూములున్నా సాగునీటికి ఇబ్బందిగానే ఉ ంది. ఈ కారణాలతో వారు మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు స్వచ్ఛందంగానే ముందుకు వచ్చారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం: వి హెచ్

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): నేరచరిత్ర ఉన్నవారు 48 గంటలలోపు వివరాలు సమర్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇదొక చారిత్రక తీర్పుగా అభివర్ణించారు. ప్రస్తుతం రాజకీయాలు వ్యాపారంగా మారిన నేపథ్యంలో ఇలాంటి తీర్పు మేల్కొలిపేదిగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఖర్చుపెట్టడం.. తర్వాత సంపాదించుకోవడం లాంటివి ఇప్పటి రాజకీయాల్లో పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. బ్యాంకు మోసాలకు పాల్పడ్డ వారిని కూడా ఈ జాబితాలో చేర్చాలన్నారు. నేరచరిత్ర ఉన్న వారే ముఖ్యమంత్రులు, మంత్రులు అవుతున్నారని వీహెచ్ వ్యాఖ్యానించారు.

గోవాలో షూటింగ్ చేయాలంటే ముందుగా స్క్రిప్ట్ అందజేయాలి: సీఎం

పనాజీ,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): బాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలకి సంబంధించిన చాలా సినిమాలు గోవాలో చిత్రీకరణ జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. అందమైన ప్రదేశాలలో రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరిస్తూ ప్రేక్షకులని థ్రిల్ చేస్తుంటారు దర్శకులు.

అయితే రానున్న రోజులలో గోవాలో షూటింగ్ జరపాలంటే కొన్ని కండీషన్స్ తప్పక పాటించాలని నిబందనను విధించారు. చాలా చిత్రాలలో గోవాను మాదక ద్రవ్యాల గమ్యస్థానంగా చూపిస్తున్నారని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అభిప్రాయ పడ్డారు. ఇక మీదట గోవాలో షూటింగ్ చేయాలంటే ముందుగా స్క్రిప్ట్‌ని అధికారులకి అందజేయాలి. వారు స్క్రిప్ట్ పరిశీలించి అంతా ఓకే అంటేనే షూటింగ్ మొదలు పెట్టాలని సీఎం అన్నారు. ఇటీవల విడుదలైన మలంగ్ చిత్రంలో గోవాని మాదక ద్రవ్యాల అడ్డాగా చూపించారు. ఇలా చూపించడం వలన గోవా రాష్ట్ర గౌరవం దెబ్బతింటుంది. అందుకే ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఎంటర్‌టైన్‌మెంట్ సొసైటీ ఆఫ్ గోవా ప్రతి సినిమా స్క్రిప్ట్‌ని పరిశీలించి గోవాలో షూటింగ్ జరపాలా వద్దా అనేది నిర్ణయిస్తుంది అని ప్రమోద్ స్పష్టం చేశారు.

ప్రయాణికుల దాడిలో వ్యక్తి మృతి

ముంబయి,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): రైల్లో సీటు కోసం జరిగిన గొడవ.. ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. కల్యాణ్ ప్రాంతానికి చెందిన సాగర్ మార్కాండ్(26), అతని భార్య జ్యోతి, రెండేళ్ల కూతురు.. ముంబయి – బీదర్ ఎక్స్‌ప్రెస్‌లో బుధవారం రాత్రి ప్రయాణిస్తున్నారు. బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యేందుకు కల్యాణ్ నుంచి సోలాపూర్ జిల్లాలోని కుర్దువాడికి బయల్దేరారు. జనరల్ బోగీ ప్రయాణికులతో రద్దీగా ఉండడంతో.. ఓ మహిళా ప్రయాణికురాలిని మార్కాండ్ సీటు అడిగాడు. తన భార్య, పాప కూర్చునేందుకు కొంచెం సీటు ఇవ్వండని అడగడంతో.. ఆమె అసభ్యపదజాలంతో దూషించింది. ఈ క్రమంలో మార్కాండ్, ఆమె మధ్య గొడవ చోటు చేసుకుంది. ప్రయాణికురాలికి మద్దతుగా సుమారు 12 మంది కలిసి మార్కాండ్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తన భర్తను కొట్టొద్దని జ్యోతి వేడుకున్నప్పటికీ వారు కనికరించలేదు. పుణె స్టేషన్‌కు రాగానే జ్యోతి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు మహిళతో పాటు మిగతా వారిని అదుపులోకి తీసుకున్నారు. తీవ్ర గాయాలపాలైన మార్కాండ్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పెళ్లి బరాత్‌లో విషాదం

కుప్పకూలిన వరుడు
గుండెపోటుతో మరణం

నిజామాబాద్,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): వివాహ వేడుకలో అంతులేని ఆనందంలో మునిగితేలుతున్న సమయం... అంతలోనే విషాదం అలుముకుంది. ఓ పెళ్లి కుమారుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలోని బోధన్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. గణేశ్(25) అనే యువకుడికి శుక్రవారం ఉదయం వివాహమైంది.

వివాహ వేడుకలో భాగంగా రాత్రికి బరాత్ నిర్వహించారు. బరాత్‌లో డీజే పాటలకు వరుడు గణేశ్ తో పాటు పెళ్లి కుమార్తె కూడా స్టెప్పులేసింది. బరాత్ అంతా ఆనందోత్సాహాలతో సాగుతోంది. డ్యాన్స్ చేస్తుండగానే వరుడు కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన అతని తల్లిదండ్రులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి 2 గంటల సమయంలో గణేశ్ కన్నుమూశాడు. గుండెపోటుతోనే వరుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గణేశ్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అయ్యారు. వధువు రోదన అందరినీ కలిచివేసింది.

కేంద్ర న్యాయశాఖ మంత్రితో సిఎం జగన్ భేటీ

శాసనమండలి రద్దు,హైకోర్టు తరలింపులపై చర్చ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దిల్లీ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. శనివారం ఉదయం కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు తరలింపు, శాసనమండలి రద్దుసహా వివిధ అంశాలపై న్యాయశాఖ మంత్రితో సీఎం చర్చించినట్టు సమాచారం. పర్యటనలో సీఎంతోపాటు ఎంపీలు విజయ సాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డి, బాలశౌరి, నందిగం సురేశ్‌లు ఉన్నారు. నిన్న సాయంత్రం ఆరున్నర గంటలకు దిల్లీ చేరుకున్న సీఎం జగన్ రాత్రి 9.45 గంటలకు అమిత్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సమారు ఆయనతో చర్చించారు. పోలవరం, రాజధాని నిధులు, మూడు రాజధానులు, కర్నూలుకు హైకోర్టు ప్రధాన బెంచ్ తరలింపు, దిశ చట్టం ఆమోదం, పోలీసు వ్యవస్థ మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటి పలు అంశాలపై కేంద్ర సాయాన్ని కోరిన విషయం తెలిసిందే. ఇక శుక్రవారం హోంమంత్రి అమిత్‌షాతో సీఎం వైఎస్ జగన్ దాదాపు 40 నిముషాలపాటు సమావేశమైన సంగతి తెలిసిందే. 'దిశ' చట్టరూపం దాల్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, శాసన మండలి రద్దుపై ప్రస్తుత పార్లమెంట్ సెషన్‌లోనే ఆమోదం తెలపాలని ఆయన అమిత్ షాకు విన్నవించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఐదు పేజీల వినతిపత్రాన్ని అందజేశారు. కాగా, మూడు రోజులు క్రితం ప్రధాని మోదీని కలిసిన సీఎం వైఎస్ జగన్ రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వివరించిన విషయం విదితమే. ప్రత్యేక హోదాతో పాటు ఏపీకి నిధులు కేటాయింపులోనూ చొరవ చూపించాలని ఆయన ప్రధానిని కోరారు.

డీపీఎస్ నాచారంలో పెద్దఎత్తున గ్రీన్ ఇండియా ఛాలెంజ్

హైదరాబాద్, ఫిబ్రవరి 15: ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం బ్రాంచ్ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను పెద్ద ఎత్తున చేపట్టారు.

పాఠశాలలో 3వ తరగతి నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మల్లాపూర్ కార్పొరేటర్ పి.దేవేందర్ రెడ్డి, డీపీఎస్ చైర్మన్ ఎం.కొమురయ్య, శాట్స్ చైర్మన్ ఏ.వెంకటేశ్వర్ రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఫౌండర్ ఎస్.రాఘవేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ సునీతా రావ్ విద్యార్థుల చేత గ్రీన్ ఛాలెంజ్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతీ ఒక్క విద్యార్థి చేతిలో మొక్కను చేబూని హరిత తెలంగాణకు ప్రతిజ్ఞ చేశారు. తమ ప్రాంతాల్లో మొక్కలు నాటాల్సిందిగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా ఆకుపచ్చ తెలంగాణకు కృషి చేస్తూ దేశంలోనే అత్యంత పర్యావరణ అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీ సంతోష్ కుమార్ కృషిని ప్రశంసిస్తూ ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లోని పాఠశాలలకు విస్తరించాలని శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించే బాధ్యత స్వీకరించాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఫౌండర్ రాఘవేంద్ర కోరారు.

ఆ 8సీట్లపై కేజ్రీవాల్ మేథోమథనం

ఓటమికి గల కారణాలపై పార్టీనేతలతో విశ్లేషణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లకు గాను 62 సీట్లు సాధించి ప్రత్యర్థులు దిమ్మతిరిగేలా దెబ్బ కొట్టిన కేజీవ్రాల్... మిగితా 8 సీట్లను ఎందుకు కోల్పోయామన్న శోధనలో పడ్డారు. ప్రత్యేకంగా ఈ అంశంపైనే శుక్రవారం కీలక నేతలు, వ్యూహకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 8 సీట్లను కోల్పోవడానికి గల కారణాలు, ఎక్కడ తప్పటడుగులు వేశామన్న దానిపై లోతుగా చర్చించారు. కాసేపు కీలక నేతలు చర్చించిన తర్వాత సమావేశపు గదిలోకి ఆ 8 సీట్లకు సంబంధించిన అభ్యర్థులను కూడా కేజీవ్రాల్ పిలిపించారు. మీరు ఓడిపోవడానికి కారణాలేంటి? ఎక్కడ దిబ్బతిన్నారు? ప్రత్యర్థులు ఎలా విజయం సాధించారు? అని ప్రశ్నించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే వీటికి అభ్యర్థులు స్పందిస్తూ... తామంతా కష్టపడి పనిచేశామని... అయినా సరే ఎందుకు ఓడామో తమకూ అర్థం కావడం లేదని కేజీ ముందు ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు సమాచారం. సమావేశ మంతా పూర్తయిన తర్వాత నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండాలని అభ్యర్థులకు కేజీవ్రాల్ ఉద్బోధించారు.

మహా శివరాత్రి మహోత్సవాలకు మంత్రి అల్లోలకు ఆహ్వానం

నిర్మల్, ఫిబ్రవరి 15 : వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి మహా శివరాత్రి జాతర మహోత్సవాలకు రావాలని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి దేవస్థాన ఈవో కృష్ణవేణి ఆహ్వాన పత్రికను అందించారు.

నిర్మల్ పట్టణంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వేదపండితులు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని ఆశీర్వదించి, ప్రసాదాలను అందజేశారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి జాతరకు వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యార్థం వేములవాడలో చేపట్టిన మహోత్సవ జాతర ఏర్పాట్లను ఈవో మంత్రికి వివరించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఈవోను ఆదేశించారు. ఫిబ్రవరి 20-22 వరకు శివ రాత్రి మహోత్సవాలు జరుగుతాయని ఈవో వెల్లడించారు.

శ్రీనివాస గౌడకు శిక్షణ ఇప్పించాలి

కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఆనంద్ మహీంద్ర

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): జమైకా పరుగుల వీరుడు ఉసేన్ బోల్ట్‌ను మించిన వేగంతో పరుగెత్తి అందరి దృష్టిని ఆకర్షించిన శ్రీనివాస గౌడపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అతడికి ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఒలింపిక్స్‌కు పంపించాలంటూ పలువురు సూచిస్తున్నారు. తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కూడా ఈ విషయాన్ని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు దృష్టికి తీసుకెళ్లారు. 'అతడి శరీర దారుఢ్యాన్ని ఒక్కసారి చూడండి. అథ్లెటిక్స్‌లో విజయాలు సాధించే అసాధారణ సామర్థ్యం అతడికి ఉంది. అందుకే అతడికి 100మీటర్ల పరుగులో శిక్షణ కల్పించేలా కిరణ్ రిజిజు చూడాలి. లేదా కంబళ క్రీడను ఒలింపిక్‌లో చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. దీంతో పాటు శ్రీనివాసకు బంగారు పతకం కూడా ఇవ్వాలి' అని ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. కాగా.. మహీంద్రా ట్వీట్‌కు కేంద్ర క్రీడాశాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. శ్రీనివాస గౌడను శాయ్‌కు పిలిపిస్తామని హామీ ఇచ్చారు. 'అథ్లెటిక్స్‌కు సంబంధించి ఒలింపిక్స్ ప్రమాణాలపై చాలా మందికి సరైన అవగాహన ఉండదు. శారీరక దృఢత్వం, ఓర్పు చాలా అవసరం. ట్రయల్స్ కోసం శ్రీనివాస గౌడను శాయ్ కోచ్‌ల వద్దకు పంపిస్తాం. దేశంలో ప్రతిభ కలిగిన వ్యక్తులను ఎప్పటికీ వదులుకోబోం' అని రిజిజు ట్విటర్‌లో పేర్కొన్నారు. బాలీవుడ్ నటుడు సునిల్ శెట్టి కూడా శ్రీనివాస గౌడపై ప్రశంసలు కురిపించారు. ఆ పనికి(పరుగెత్తడం) ఇంతకంటే మెరుగైన వ్యక్తి కన్పించడు. ఇలాంటి వ్యక్తులు మరింత మంది కావాలి. మీకు(కిరణ్ రిజిజును ఉద్దేశిస్తూ) మరిన్ని అధికారాలు ఉండాలి సర్' అని ఆశాభావం వ్యక్తం చేశారు.

కశ్మీర్ అంశంలో జోక్యం తగదు

టర్కీ అధ్యక్షుడి వ్యాఖ్యలను ఖండించిన భారత్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): కశ్మీర్ అంశంపై టర్కీ అధ్యక్షుడు రెసెప్ తైపీ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. కశ్మీర్ పూర్తిగా భారత అంతర్గత విషయమని.. ఇందులో జోక్యం చేసుకోవడం తగదని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. పాకిస్థాన్ పర్యటనలో ఉన్న ఎర్డోగాన్ శుక్రవారం ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. 'కశ్మీర్ సోదరసోదరీమణులు దశాబ్దాలుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో వారి బాధలు మరింత ఎక్కువయ్యాయి. కశ్మీర్ సమస్య పరిష్కారం కోసం శాంతియుత, న్యాయపరమైన చర్చలకు టర్కీ ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది' అని ఎర్డోగాన్ చెప్పుకొచ్చారు. అంతేగాక, కశ్మీర్ ప్రజల పరిస్థితిని.. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో విదేశీ ఆధిపత్యంపై టర్కీ ప్రజల పోరాటంతో పోల్చారు. దీంతో ఎర్డోగాన్ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింద. జమ్ముకశ్మీర్‌ను ఉద్దేశించి టర్కీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతోంది. 'కశ్మీర్ పూర్తిగా భారత సమగ్ర, శాశ్వత భూభాగం. అందువల్ల భారత అంతర్గత విషయాల్లో టర్కీ నాయకత్వం అనవసర జోక్యం చేసుకోవడం మాని, నిజానిజాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. పాక్ నుంచి పుట్టుకొస్తున్న ఉగ్రవాదం వల్ల భారత్‌కు ఎంతటి ముప్పు ఉందో తెలుసుకోవాలి' విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ స్పష్టంగా చెప్పారు. కాగా.. కశ్మీర్ విషయంలో ఎర్డోగాన్ పాక్‌కు మద్దతివ్వడం ఇదే తొలిసారి కాదు. గతేడాది సెప్టెంబరులో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన ఎర్డోగాన్ పాక్‌కు అనుకూలంగా మాట్లాడారు.

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గుంపెల్లగూడెంలో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన తండ్రీకొడుకులు

జూన్23 నుంచి అమర్‌నాథ్ యాత్ర

జమ్ము,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): అమరనాథ్ యాత్ర జూన్ 23న ప్రారంభం కాబోతుంది. దక్షిణ కశ్మీరులోని హిమాలయాల్లో ఉన్న అమర్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకోవడానికి 42 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని అధికారులు ప్రకటించారు. ఆగస్టు 3న ముగుస్తుంది. అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభ మవుతాయి. 13 కన్నా తక్కువ, 75 కన్నా ఎక్కువ వయసున్న వారిని యాత్రకు అనుమతించరు. గతేడాది అమర్‌నాథ్ యాత్ర 40 రోజులు మాత్రమే కొనసాగింది.

చెరువులో పడి తండ్రీకుమారుడు మృతి

ఖమ్మం,ఫిబ్రవరి15(ఆర్ఎన్ఎ): కారేపల్లి మండలం గుంపెల్లగూడెంలో విషాదం నెలకొంది. ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రీకుమారుడు మృతి చెందారు. బట్టలు ఉతికేందుకు కుమారుడు చెరువులోకి వెళ్లాడు. ఆ పిల్లాడు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోవడంతో.. అతడిని కాపాడే ప్రయత్నంలో తండ్రి కూడా మునిగిపోయాడు. తండ్రీకుమారుడు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సత్యనారా యణ (48), భరత్(14)గా పోలీసులు గుర్తించారు. మృతుల నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆప్తమాలజీ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి హరీశ్

సిద్దిపేట, ఫిబ్రవరి 15: సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఆప్తమాలజీ ఆపరేషన్ సెంటర్ ప్రారంభమైంది. ఈ ఆప్తమాలజీ ఆపరేషన్ థియేటర్‌ను మంత్రి హరీశ్‌రావు ఇవాళ ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి టలోని డయాలసిస్ సెంటర్, బ్లడ్‌బ్యాంక్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సిద్దిపేట, గజ్వేల్‌లో కంటి ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి తెచ్చామన్నారు. కంటి సమస్యలున్నవారు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కంటి వెలుగులో సమస్యను గుర్తించిన వారికి ఆపరేషన్ చేస్తావన్నారు. సిద్దిపేటలో సింగిల్ పర్సనల్ ప్లేట్లెట్స్ సపరేటర్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిని 40 పడకల డయాలసిస్ కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం 10 పడకల ఐసీయూ యూనిట్‌ను కలిగిన సిద్దిపేట ఆస్పత్రిని త్వరలోనే 20 పడకల ఐసీయూకు పెంచనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

అటవీ ప్రాంతాల్లో నిప్పు రాజేయడం, వంట వండుకోవడంపై నిషేధం

హైదరాబాద, ఫిబ్రవరి 15: రాష్ట్రంలోని అటవీప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అటవీశాఖ చర్యలు చేపట్టింది. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల దృష్ట్యా అటవీశాఖ ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఆదేశాలు జారీచేసింది. జరిగిన మూడు ప్రమాదాలకు మానవ నిర్లక్ష్యమే కారణమని విచారణలో నిర్ధారణ అయినట్లుగా పేర్కొంది. ఈ నేపథ్యంలో రక్షిత అటవీప్రాంతాల్లో ప్రవేశంపై ఆంక్షలు విధించింది. నల్లమల మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తులు అటవీశాఖ సూచనలు పాటించాలంది. అటవీ మార్గాల్లో కాలిబాటల్లో ప్రయాణంపై నిషేధం విధించింది. అడవిలో నిర్దేశిత ప్రాంతాలు, రోడ్ల ద్వారానే ప్రయాణించాలని వెల్లడించింది. అదేవిధంగా అడవిలో నిప్పు రాజేయడం, వంటలు చేసుకోవడంపై నిషేధం విధించింది. ప్రత్యేక విరామ ప్రాంతాల్లో సేద తీరేందుకు అనుమతిచ్చింది. ఈ విరామ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com